## 297 వ అధ్యాయం

## ٢٩٧ - بَابُ النَّهْيِ عَنْ نَتْفِ الشَّيْبِ مِنَ اللِّحْيَةِ وَالرَّأْسِ وَغَيْرِهِمَا، وَعَنْ نَتْفِ الأَمْرَدِ شَعْرَ لِحْيَتِهِ عِنْدَ أَوَّلِ طُلُوعِهِ

## గడ్డం, తల మొదలగు శరీరభాగాలలోని తెల్ల వెంట్రుకల్ని పీకేయరాదు. ప్రాజ్ఞుడైన యువకుడు గడ్డం మీద వచ్చే తొలి వెంట్రుకల్ని పీకేయరాదు

١٦٤٨ - عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ، عَنْ أَبِيهِ، عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لَا تَنْتِفُوا الشَّيْبَ؛ فَإِنَّهُ نُورُ الْمُسْلِمِ يَوْمَ الْقِيَامَةِ» حديث حسن، رَوَاهُ أَبُو دَاوُدَ، وَالتِّرْمِذِيُّ، وَالنَّسَائِيُّ بِأَسَانِيدَ حَسَنَةٍ. قَالَ التِّرْمِذِيُّ: هُوَ حَدِيثٌ حَسَنٌ.

1648. హజ్రత్ అమ్ర్ బిన్ షుఐబ్ తన తండ్రి నుండి ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం ప్రకారం దైవ ప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: తెల్లవెంట్రుకల్ని పీకివేయకండి. ఎందుకంటే ప్రళయదినాన అవి ముస్లింకు వెలుగునిస్తాయి.

(ఇది హసన్ కోవకు చెందిన హదీసు. అబూ దావూద్, తిర్మిజీ, నసాయీలు దీనిని ప్రామాణికమైన ఆధారాలతో వెలికి తీశారు. తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు).

*(సుననె అబూదావూద్‌లోని తరజ్జుల్ ప్రకరణం - సుననె తిర్మిజీలోని అదబ్ అధ్యాయం - సుననె నసాయీలోని జీనత్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

సాధారణంగా తెల్లవెంట్రుకలు వృద్ధాప్యానికి ఆనవాలు వంటివి. కనుక వాటిని పీకివేయరాదు. వాటివల్ల హదీసులో పేర్కొనబడిన పరలోక ప్రయోజనంతోపాటు ప్రపంచంలో కూడా

ఎన్నో ప్రయోజనాలున్నాయి. తెల్లవెంట్రుకలు ముస్లిం వ్యక్తి గౌరవాన్ని, అతని హుందాతనాన్ని ఇనుమడింపజేస్తాయి.

١٦٤٩ ـ وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ عَمِلَ عَمَلاً لَيْسَ عَلَيْهِ أَمْرُنَا فَهُوَ رَدٌّ» رواهُ مسلم.

1649. హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: ఎవరయినా మా ఆజ్ఞతో సంబంధంలేని పని చేస్తే ఆ పని త్రోసి పుచ్చదగినది. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని అఖ్జియా ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

మా ఆజ్ఞతో సంబంధం లేని పని అంటే షరీఅత్‌లో ఎలాంటి నిదర్శనం, ఆధారం లేని పని అని భావం. ధర్మంలో తలెత్తే కొత్తపోకడలు, షరీఅత్ విరుద్ధమైన పనులు త్రోసిపుచ్చదగినవని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. ఒక ముస్లిం పని ధర్మాన్ని అనుసరించటమేగాని ధర్మంలో కొత్తపుంతలు తొక్కటం కాదు.